విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:47 | volume: 1, Issue:47 | శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## చెప్పాపెట్టకుండా విదేశాలకు వెళ్తున్నారు..



న్యూఢిల్లీ: లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భద్రతపై సీఆర్పీఎఫ్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. రాహుల్ గాంధీ భద్రతా ప్రోటోకాల్ పాటించడం లేదని, మాకు సమాచారం ఇవ్వకుండానే ఆయన విదేశాలకు వెళ్లిపోతున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు సీఆర్పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీకి తాజాగా లేఖ రాశారు. ముఖ్యంగా సీఆర్పీఎఫ్ ఎల్లో బుక్ లో పేర్కొన్న ప్రోటోకాల్ లను ఆయన ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఇటలీ (డిసెంబర్ 30 నుండి జనవరి 9 వరకు), వియత్నాం (మార్చి 12 నుండి 17 వరకు), దుబాయ్ (ఏప్రిల్ 17 నుండి 23 వరకు), ఖతార్ (జూన్ 11 నుండి 18 వరకు), లండన్ (జూన్ 25 నుండి జూలై 6 వరకు), మరియు మలేషియా (సెప్టెంబర్ 4 నుండి 8 వరకు) వంటి దేశాలకు రాహుల్ గాంధీ చేసిన విదేశీ పర్యటనలను ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ సునీల్ ప్రస్తావించారు. రాహుల్ గాంధీకి ప్రస్తుతం అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్)తో %గ%ం కేటగిరీ భద్రతను కల్పిస్తున్నారు. %గ%ం ఏఎస్ఎల్ భారీ ముప్పు పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణలలో ఒకటి. నేషనల్ సెక్యూరిటీ గార్డు కమాండోలతో సహా దాదాపు 55 మంది భద్రతా సిబ్బంది ఉంటారు. కాగా, రాహుల్ గాంధీకి భద్రత కవరేజ్ గురించి సీఆర్పీఎఫ్ లేఖ రాయడం ఇదే మొదటిసారి కాదు. 2020 నుంచి2022 వరకు రాహుల్ 113 సార్లులు భద్రతా మార్గదర్శకాలను పాటించడం లేదని 2022లో ఆరోపించింది. భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడంతో నాడు సీఆర్పీఎఫ్ ఈ వివరణ ఇచ్చింది.

# ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి



గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొదట అభివృద్ధి చేయాలని ఆదేశించారు.గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## రాష్ట్రంలో అతి భారీ వర్షాలు



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రేపు నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# సింగరేణిలో మనదే గెలుపు

– సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం...
– తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత...



హైదరాబాద్ : సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ – సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు.⁻ాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు. 'కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ... సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ' అని కవిత అన్నారు. టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదని చెప్పిన కవిత.. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు ... వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. ' నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచేంత సీన్ లేదు. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. గతంలో కేసీఆర్ గారు చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారు. కేసీఆర్ గారు ఇప్పుడు అధికారంలో లేరు. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు సమాధానం చెప్పాలి. ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారు. టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారు. కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదు. సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. దీని మీద టీజీబీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

## తాత్కాలిక నాయకత్వంపై అనిశ్చితి



అరాచక పరిస్థితులను, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపాల్‌కు తాత్కాలికంగా నాయకత్వ బాధ్యతలు చేపట్టే విషయమై అనిశ్చితి కొనసాగుతోంది. సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల్ కర్కి పేరును తొలుత జెన్ జడ్ యువత ప్రతిపాదించారు. కానీ ఆమె వయస్సు, అర్హతల ప్రాతిపదికన ఆందోళనకారులు ఆమె పేరును పక్కకు పెట్టి కుల్మాన్ ఘీజింగ్ పేరును ప్రతిపాదించారని కాంతిపూర్ టివి పేర్కొంది. అయితే ఆందోళనకా రుల్లోనే మరో వర్గం ఇంకా కర్కిని బలపరుస్తోంది. కర్కి కూడా చర్చల్లో పాల్గొంటున్నారు, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఆమె సంసిద్ధంగా కూడా వున్నారని వార్తలు వెలువడుతున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ డిస్కార్డ్ ద్వారా ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా, మెజారిటీ ప్రజలు సుశీలా కర్కి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తాను రేస్‌లో లేనని ఖాట్మండు మేయర్ బాలేంద్ర షా స్పష్టం చేయడంతో తెరపైకి వచ్చిన మరో పేరు కుల్మాన్ ఘీజింగ్. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఘీజింగ్ ఈ ఏడాది మార్చిలో వివాదాస్పద రీతిలో పదవీచ్యుతుడయ్యారు. ఏళ్ళ తరబడి నేపాల్‌లో కొనసాగిన విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించిన ఘనత ఆయనకు దక్కుతుంది. ఆందోళనల నేపథ్యంలో ప్రధాని ఓలి రాజీనామాతో దేశంలో నెలకొన్న పరిస్థితులను చక్కబరచాలంటే చర్చలే శరణ్యమని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు చర్చల కోసం వారు పిలుపిచ్చారు. ఈ మేరకు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్–లెనినిస్ట్), సిపిఎన్(మావోయిస్టు సెంటర్) నేతలు వేర్వేరుగా ప్రకటనలు చేశారు. రాజ్యాంగ చట్రపరిధిలో శాంతియుతంగా సంక్షోభాన్ని పరిష్కరిం చుకోవాల్సిన అవసరం వుందని వారు నొక్కి చెప్పారు. యువత చేసిన డిమాండ్లను రాజ్యాంగ మార్గాల ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ పరిస్థి తుల్లో జెన్ జడ్ కార్యకర్తలు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ వద్దకు చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపేందుకు ఆర్మీచీఫ్ జనరల్ అశోక్ సిగ్దల్‌కు అధికారమిచ్చారు.

## రాష్ట్రంలో అతి భారీ వర్షాలు



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రేపు నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఎల్లుండి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం నాడు ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## వ్యాపారిని బెదిరించి ఏకంగా రూ.40లక్షలను లాకున్న దుండగులు

రంగారెడ్డి: తెలంగాణలో క్రైమ్ రేటు తక్కువగా ఉందని పోలీసు అధికారులు చెబుతున్నా నగరంలో నేరాలు మాత్రం ఆగడం లేదు. పోలీసులు ఎంత నిఘా పెట్టినా, భద్రతా చర్యలు చేపట్టినా నేరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఓ చోట అక్రమార్కులు తమ పనితనాన్ని చూపెడుతూనే ఉన్నారు. తాజాగా.. నగరంలోని శంకర్ పల్లి మున్సిపాలిటీలో మరోసారి అక్రమార్కులు రెచ్చిపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన స్టీల్ వ్యాపారిని బెదిరించి రూ.40లక్షలను దుండగులు లాకున్నారు. అయితే.. డబ్బుతో పారిపోతుండగా కొత్తపల్లి వద్ద దుండగుల వాహనం బోల్తాపడినట్లు పేర్కొన్నారు. దీంతో కొంత నగదు అక్కడే వదిలేసి పారిపోయినట్లు చెప్పారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నట్లు వివరించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఆదమరిస్తే అంతే..



**-పగిలిన పైపు ఏర్పడ్డ గొయ్యి...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి):** మురికినీరు వెళ్లే పైపు పగిలి పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యింది. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో మురికినీరు వెళ్ళడానికి వేసిన పైపు పగిలి పెద్ద గొయ్యి ఏర్పడింది. కూరగాయలకు వెళ్లే ప్రజలకు, గ్రంథాలయానికి వెళ్లే పాఠకులు,విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడం వల్ల ప్రమాదం పొంచి ఉంది. ఆదమరిస్తే అంతే. ప్రమాదాలు జరగకుండా స్థానికులు చెట్టుకొమ్మలు గుంతకు అడ్డుగా పెట్టారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పర్ష హన్మాండ్లు



**గంభీరావుపేట సెప్టెంబర్ 12 మనవార్త ప్రతినిధి** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుక్కునూరీ నర్సవ్వ మరియు జోగు రాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు పరామర్శించారు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, పర్ష హన్మాండ్లు వెంట నాయకులు ఎలుక రాజు, డైరెక్టర్ అజీమ్, బట్టు ప్రవీణ్, జోగు రాజయ్య, నరసయ్య, రాజు ,నారాయణ, రాజనర్సు ,నరసింహులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్




**జహీరాబాద్, సెప్టెంబర్ 12 (మన వార్త):** ఈ నెల 13 న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షి దారులు రాజీ పడే అవకాశం ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు. రాజీయే రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని హితవు పలికారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్ఐ తెలియజేసారు.

## కీర్తి శేషులు వంటేరు వజ్రమ్మ కు నివాళి అర్పించిన వెంకట్ రాంరెడ్డి




**గజ్వేల్ సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి** ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కీర్తి శేషులు వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి వారి సోదరులు సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేతి రెడ్డి వెంకట్రాంరెడ్డి వారితో పాటు జాలిగామ మాజీ ఎంపిటిసి తాళ్ళ ఆంజనేయులు గౌడ్, అలిరాజ్ పేట్ లోకనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు

## పల్లెల అభివృద్దే దేశ అభివృద్ధి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల:సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండలంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించారు ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన 46 ముఖ్యమంత్రి సహాయ నిధి 12,16,500/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు, తరువాత కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే -అండర్- 14 అండర్ -17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు తరువాత దమ్మయ్యపేట గ్రామంలో వరదరాయ చెరువును పరిశీలించి త్వరతగతిన పనులు చేపడతామని తెలిపారు తరువాత అంగన్వాడీ నూతన బిల్డింగ్ భూమిపూజ చేసి ఒడ్డెర కులసంఘ భవనం ప్రారంభించారు స్థానిక మహిళల కోరికమేరకు వెంటనే కలెక్టర్ గారితో మాట్లాడి బతుకమ్మ తెప్ప నిర్మాణంతో పాటు హైమస్ లైట్లను పండగలోపు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు రాబోవు రోజుల్లో దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగతొత్సవ వేడుకలు...



**చేగుంట సెప్టెంబర్ 12 ( మన వార్తా ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు, ఆయనకు విద్యార్థులు స్వాగతం పలికారు ముందుగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు, అనంతరం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి వచ్చిన అతిథులకు శాలువాలతో సన్మానం చేశారు, కళాశాలకు ప్రహరీ గోడ అదనపు తరగతి గదులు తోపాటు కళాశాల వద్ద బస్సును ఆపాలని, గతంలో ముత్యంరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే కళాశాల నిర్మించుకోవడం జరిగిందని మళ్లీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కళాశాల సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు, కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఈ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని విద్య ఉంటేనే సమాజంలో వ్యక్తికి విలువ ఉంటుంది కాబట్టి ఈ ప్రాంతంలో చదువుకునేందుకు విద్యార్థులు చాలా ఉన్నారని డిగ్రీ కళాశాల లేక ఇతర ప్రాంతాలకు వెళున్నారని డిగ్రీ కళాశాల ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఇతర గ్రామాల నుండి సైతం విద్యార్థులు చేగుంటకు రావడం జరుగుతుందని కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని స్థానిక పిఎసిఎస్ చైర్మన్ రఘు రాములు కోరారు, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవిస్తే విద్యపై దృష్టి పెట్టలేక పోతామని ఎక్కడైనా మాదకద్రవ్యాలు విక్రయించిన సేవించిన సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం పనిచేస్తానని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు ఎక్కువగా ఉండడం ఈ ప్రాంతంలో మహిళలు ఎక్కువ చదువుకోవడం గర్వంగా ఉందని కళాశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతామని, కళాశాల వద్ద బస్సును ఆపేందుకు డిపో మేనేజర్లతో మాట్లాడి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ చైర్మన్ ఆయిత రఘురాంలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, అయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్, సాయి గౌడ్, జూకంటి రాజా గౌడ్, భాగ్యరాజ్, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన రఘురాములు...



**చేగుంట సెప్టెంబర్ 12( మన వార్తా ప్రతినిధి )** చేగుంట ప్రాథమిక సహకార సంఘ నూతన అధ్యక్షుడిగా ఆయిత రఘురాములు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయన కార్యవర్గాన్ని సొసైటీ సీఈఓ సందీప్, శాలువాల తో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని 980 మంది సొసైటీ సభ్యులు ఉండగా రెండు కోట్ల 39 లక్షలు రుణాలు అందించడం జరిగిందని, నూతన సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, రైతులకు ఎరువులు విత్తనాలు అందించేందుకు కూడా కృషి చేస్తానని ఆయన తెలిపారు, సొసైటీ ద్వారా 260 మందికి పంట రుణాలు, 13 మందికి ఎల్టి లోన్లు అందించామన్నారు, రుణాలను సకాలంలో చెల్లిస్తే మూడు శాతం వడ్డీ తగ్గిస్తామని ఆయన సూచించారు, దీర్ఘకాలికరణాలతోపాటు కమర్షియల్ లోన్లు కూడా ఇస్తామని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ శశికాంత్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీమాన్, సొసైటీ సీఈఓ సందీప్, డైరెక్టర్లు సిద్ధిరాములు, కుమార్ రమేష్,రాములు, నరసమ్మబలరాం, సొసైటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ ఏరియా డబ్ల్యుపిఎస్ జిఏ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ క్రీడలు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 12 (మన వార్తప్రతినిధి )** సింగరేణి సెప్టెంబర్ 12( ):కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సర వార్షిక క్రీడలను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు అధ్యక్షునిగా ముఖ్య అతిధిగా జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్ లతో కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇటీవల సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగిన నేపథ్యం లో యువ ఉధ్యోగులతో పాటు మహిళా ఉద్యోగులు కూడా పాల్గొనేలా చూడాలని తద్వారా మహిళలు వారు కుటుంబ బాధ్యతలతో పాటు క్రీడలను కూడా వారి దైనందిన జీవితం లో ఒక భాగం చేసుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి ఆట గా ఫుట్ బాల్ మ్యాచ్ ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్‌పిసి డిపార్ట్ మెంట్ గ్రూప్ మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వేంకటా చారి, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ఎస్.పితాంబర రావు , డివై.పిఎం హనరరీ సెక్రటరీ కే.సునీల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ కే.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పి.నితిన్ కుమార్, ఫుట్ బాల్ కెప్టెన్ పి.నాగి రెడ్డి, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో స్వల్ప గాయాలతో బయటపడ్డ మేకల కాపరి...



**చేగుంట సెప్టెంబర్ 12(మన వార్తా ప్రతినిధి)**

మెదక్ జిల్లా చేగుంట మండలం కరీంనగర్ గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో చిరుత పులి గ్రామ శివారులో మేకలు మేపుతున్న పట్నం చంద్రయ్య కుమారుడు రాజు, అనే వ్యక్తి కి చెందిన మేకల మందపై చిరుత పులి దాడి చేసింది. ఇదే క్రమంలో అక్కడే ఉన్న మేకల కాపరి రాజు చిరుతపులిని అడ్డగించడంతో తిరిగి చిరుత పులి రాజు పై దాడికి పాల్పడింది రాజు ఒకసారిగా కేకలు వేయడంతో. అక్కడే ఉన్నా మరికొంతమంది మేకల కాపర్లు స్పందించి చిరుతపై దాడికి వెళ్లడంతో అది రాజు పై స్వల్ప గాయాలు చేసి పారిపోయినట్లు మేకల కాపరులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు విచారణ చేపట్టారు.

## భువనగిరిలో యాక్సిడెంట్ ఒకరు మృతి మరొకరికి తీవ్రగాయాలు...



**-క్షేతగాత్రులు బొమ్మలరామారం మండల వాసులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తాలో నిన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్లు పూర్తిగా పాడవడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతలు కనిపించక బొమ్మల రామారం మండలం చీకటి మామిడి నుండి భువనగిరికి వస్తున్న ఇరువురు యాక్సిడెంట్ కు గురయ్యారు. పూర్తి వివరాలు ఇలా..యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల వాస్తవ్యులైన ఇరువురు భువనగిరికి పనిపై వస్తున్న నేపథ్యంలో జగదేపూర్ చౌరస్తాలో నిన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్లు గుంతల మయమయ్యాయి. గుంతలు ఏర్పడ్డ కారణంగా టు వీలర్ అదుపుతప్పి గుంతలో పడిపోవడంతో వెనుక నుండి వస్తున్న రెడీమిక్స్ లారీ గుద్దడంతో కంగ్గెనరాం (39) అనే వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందగా బైక్ పై వెనుకాల కూర్చున్న కుమార్ (30) మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ప్రజలు వాహనదారులు వెంటనే 108 కి సమాచారం అందించడంతో హుటా హుటిన సంఘటన స్థలానికి వచ్చిన అంబులెన్స్ మృతి చెందిన వ్యక్తిని తీవ్ర గాయాలైన వ్యక్తిని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు వాహనదారులు మాట్లాడుతూ రోడ్లు సరిగా లేకపోవడం వల్లనే తరచుగా ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని , గత నెల రోజుల క్రితం ఇదే చౌరస్తాలో లారీ ఆక్సిడెంట్ లో ఇద్దరు వ్యక్తులు తమ ప్రాణాలను కోల్పోయారు. ప్రజల ప్రాణాలు కాపాడవలసిన అధికారులు స్థానిక శాసనసభ్యులు రోడ్ల విషయంలో వారు పట్టించు కోకుండా నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. ఇకనైనా ప్రభుత్వాధికారులు స్థానిక శాసనసభ్యులు పండించుకొని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేసి స్పీడ్ మేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు జ్ఞాన సరస్వతి ఆలయ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులపై మంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం రోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీర్ల ఆయిలయ్య ఆలేరు నియోజకవర్గానికి ఎక్కువ శాతం యూరియాను పంపిణీ చేయాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి ఎక్కువ శాతం యూరియాను ఆలేరు రైతుల సౌకర్యార్థం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

## అక్టోబర్ 2న సేవా పక్షాన్ని విజయవంతం చేయాలి...




**-జిల్లా సేవావక్షం కో కన్వీనర్ బుల్లెట్ మాధురి చంద్ర పిలుపు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్ 2 వ తారీకు వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణ సేవ పక్షం కన్వీనర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాపక్షం కో కన్వీనర్ బుల్లెట్ మాధురి చంద్ర హాజరై మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ , రక్తదాన శిబిరం , పేదలకు , వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సేవా పక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం కో కన్వీనర్ లు ఇండ్ల సత్యవతి , కొలిచెలిమ మల్లికార్జున్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ , సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్ రావు , మంగు నరసింహారావు , ఉడుత భాస్కర్ , కానుకుంట్ల రమేష్ , కట్కమోజు ఉషా కిరణ్ , తెల్జూరి శివ లింగం , తాడూరి రాజ్ కుమార్ , రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడలపై ప్రత్యేక శ్రద్ధ : మైనంపల్లి హనుమంత్ రావు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 12 మన వార్త :**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశాల మేరకు కౌకూర్లోని దళిత వాడలైన ఇందిరా కాలనీ, సంజయ్ గాంధీ నగర్, పెన్షనపుర మరియు మహాదేవపూర్ లను ఆల్వాల్ జిహెచ్ఎంసి డివిజన్ డీఈ రఘుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సోషల్ ఆక్టివిస్ట్ తుడిమెల్ల మల్లికార్జున మాట్లాడుతూ. స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కాలంలో దళితులకు, అట్టడుగు వర్గాలకు ఇందిరా కాలనీ క్వార్టర్స్ నిర్మించారు. అయితే నేటి పరిస్థితుల్లో ఆ క్వార్టర్స్ పక్కన ఉన్న పొలాలు పెద్ద పెద్ద గేటెడ్ కాలనీలుగా మారాయి. గత 50 ఏళ్లుగా ఉన్న కచ్చా నాళా ఇప్పటికీ అలాగే ఉండడంతో, చిన్నపాటి వర్షానికే ఇందిరా కాలనీ క్వార్టర్స్లోకి డ్రైనేజీ నీరు చేరుతోంది. అదనంగా, పక్కనున్న కాలనీలు కాంపౌండ్ వాల్ కట్టడంతో జిహెచ్ఎంసి సిబ్బంది నాళాలోని సిల్ట్ తీయడం కూడా కష్టసాధ్యమైంది. కావున ఈ నాళాను బాక్స్ డ్రెయిన్ రూపంలో నిర్మిస్తే ప్రజలు ఆరోగ్య సమస్యల నుండి విముక్తి పొందుతారని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని మైనంపల్లి హనుమంత్ రావు, కార్పొరేటర్ జితేందర్ నాథ్ దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, బి.కే. శ్రీను, శంకర్, శివా మరియు మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి...



**-బిక్కేరు వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్...**
**-ప్రజలెవరు వాగు వద్ద సెల్ఫీలు ఫోటోలు దిగే ప్రయత్నం చేయరాదు...**
**-మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదు...**
**-ఇరు వైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు , అధికారులు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శుక్ర వారం రోజు ఆత్మకూరు మండల కేంద్ర నుండి మొరిపిరాల గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. లో లెవల్ కాజ్ వే పై నుండి బిక్కేరు వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవ్వరూ కూడా వాగు దాటడానికి ప్రయత్నం చేయవద్దని , సెల్ఫీలు ఫోటోలు దిగడానికి వెళ్లకూడదన్నారు. యువత కాజ్ వే దాటడానికి ప్రయత్నం చేయవద్దు అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు కూడా వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు. ఉరుములు , మెరుపులు వచ్చినప్పుడు చెట్ల దగ్గర ఉండకూడదని తెలిపారు. స్థానికులు ఎవరు కూడా వాగు దాటకుండా ఇరువైపుల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని డిసీపీకి చరవాణి ద్వారా పలు సూచనలు చేశారు. నిన్న మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదైందన్నారు. కొలనుపాకలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్ల లోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో స్థానిక శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యతో కలిసి ప్రభుత్వ యంత్రంగా కూడా సహాయక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. వేడిచేసి వడకట్టి మంచినీటినే తాగాలన్నారు. ఆరోగ్య దృష్టిలో పెట్టుకొని వేడివేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. విష జ్వరాలు , డయేరియా , బారిన పడకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మత్తులు చేపించండి సారు.. ప్రజల ఆవేదన..



**-వ ం ం డ ల ా ది, కా ర ్ య ల ం , గ్రా వ ం అధికారులు,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళండి..**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 12 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామం నుండి రహీంఖాన్‌పేటకు వెళ్లే రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా అడుగు అడుగున గుంతలతో రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. గుంతల మయం కావడంతో ఈ మార్గంలో నడిచే బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతారం గ్రామస్థులు మాట్లాడుతూ"మేము సిరిసిల్లకు వెళ్లాలంటే ఇల్లంతకుంట మీదుగా తిరగాల్సి వస్తోంది. రహీంఖాన్‌పేట అనంతారం మీదుగా నడిచే బస్సులు కూడా ఇప్పుడు అనంతారం వరకు రావడం లేదు. డిపో అధికారులను అడిగితే..రోడ్డు బాగాలేదని సమాధానం ఇస్తున్నారు. మండల అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదు..అని శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ ప్రజలు తమ సమస్యలను..మండల అధికారులు,గ్రామ స్పెషల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుక వెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..కనీసం తాత్కాలికమైనా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు పునరుద్ధరించబడితే బస్సు సర్వీసులు మళ్లీ ప్రారంభమవుతాయని,తమ ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశాబ్ది జెండా ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 12( మనవార్త ప్రతినిధి)**

సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం యందు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము అంగరంగ వైభవముగా జరిగింది సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం- రాజ్యాధికారం సాధనే లక్ష్యంగాదశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన. ఆనాడు లిసంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ చేతుల మీదగా ఆవిర్భావించి లియుద్ధానికి సిద్ధం కండ అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహనీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది. ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి లిఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది. స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ. అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు. ఈ దశాబ్ద కాలంలో చేసినటువంటి పోరాటా ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాల ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతోముందుకు కదులుతున్నాం అని అన్నారు అదేవిధంగా సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ వివిధ సంఘాలు రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ రాజేష్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బానోతు లాల్ సింగ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, జగదంబ ప్రజా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవల శ్రీ, శంకర్ సాదు,బంజారా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, భారతీయ బోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు రమేష్ నాయక్ హత్తి రామ్ నాయక్ తదితర సంఘాలు వారి యొక్క పూర్తి మద్దతును ఈ కార్యక్రమానికి తెలియజేశారు వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ సేన ఉద్యమాభి వందనాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కాకార్యదర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, టి టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్, గుగులోతు శ్రీను నాయక్ , పూర్ణ చందర్ , బానోతు శ్రీనివాస్ ,సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, %వానూరా% జిల్లా అధ్యక్షులు కేశవ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు మాలోతు అశోక్ నాయక్, జానకిరామ్ నాయక్, మోహన్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## నింగికెగిసిన తార విప్లవ యోధుడు సీతారాం ఏచూరి



**మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 12 మనవార్త :**మల్కాజ్గిరి పిఎన్ నగర్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో విప్లవ యోధుడు సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు విప్లవ జోహార్లు అర్పించారు.సిపిఎం మౌలాలి డివిజన్ కార్యదర్శి పి. మంగ మాట్లాడుతూ.పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు సీతారాం ఏచూరి. కమ్యూనిస్టులు పేదవాడి పక్షాన నిలబడి పోరాడితే,ఇళ్ల స్థలాలు కాలనీలుగా మారాయి. అనేక ఉద్యమాలకు ఊతమిచ్చిన ఆయన స్వార్ధమెరుగని విప్లవ నాయకుడు.ఇటువంటి మహానుభావుడు మన మధ్య లేకపోవడం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరం నష్టం.ఆయన ఆశయాల సాధన కోసం పేదవాడి పక్షాన నిలబడి నిరంతర పోరాటాలు చేస్తాము.కమ్యూనిస్టు రాజ్యాన్ని తీసుకొచ్చేదాకా అలుపెరుగని పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బి. పద్మ,సంగీత,ఎల్లమ్మ, సుక్కమ్మ,విజయ, పద్మావతి,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను సందర్శించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాననసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం లోని వలు గ్రామాల చెరువులను , మత్తడిలను , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నాయకులతో కలిసి శుక్రవారం రోజు పరిశీలించారు.ఆలేరు మండలం మందనపల్లి , టంగుటూరు , సాయిగూడెం గ్రామాల చెరువులు , మత్తడిలను స్వయంగా సందర్శించారు. అదేవిధంగా సాయిగూడెం మందనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న కెనాల్ నుండి ఫీడర్ ఛానల్ కాలువను కూడా సందర్శించి ప్రారంభించడం జరిగింది. ఈ కెనాల్ నుండి మందనపల్లి చెరువును నింపుకోవడం జరుగుతుందని , పెద్ద కాల్వ నుండి ఎలాంటి కాలువలు లేనందున వర్షం వల్ల నిలిచిన నీరు ఎక్కడికక్కడే కాలువలలో నిలిచిపోవడం జరుగుతుంది. ఈ పీడర్ ఛానల్ తీయడం ద్వారా కాలువలో నిల్వ ఉన్న నీరు చెరువులోకి చేరు తుందని..తద్వారా మందనపల్లి సాయి గూడెం కందిగడ్డ తండా టంగుటూరు , శారాజిపేట రైతుల భూములకు నీళ్లు చేరడం జరుగుతుందని , చెరువు నిండి అలుగు పోయడం ద్వారా కొల్లూరు చెరువు కూడా నిండుతుందని తెలిపారు. అదేవిధంగా టంగు టూరు పెద్ద చెరువు ఇంకా ఎక్కువ శాతం నీటిని విడుదల చేయాలని తద్వారా టంగుటూరు చెరువు కూడా నిండి దాని కింద ఉన్న చెరువులు కూడా నిండుతాయని బీర్ల అయిలయ్య చేరవాణి ద్వారా అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తప్పని యూరియా తిప్పలు, మహిళలు సైతం యూరియా కోసం పడి గాపులు



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 12( మన వార్తా ప్రతినిధి)** యూరియా వచ్చిందంటే చాలు రైతులు పరుగులు తీస్తున్నారు మండలంలోని జంగారాయి, చిన్న శంకరంపేట, ప్రాథమిక సహకార సంఘాలకు యూరియా వస్తుందంటే అక్కడికి రైతులు పరుగులు పెడుతున్నారు, ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి అనడంతో రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వరుసలో నిలబడుతున్నారు, రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో ఎలాంటి గొడవలు జరగకూడదని ఉద్దేశంతో ఎస్ ఐ నారాయణ గౌడ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు, పోలీసు పహారాలో రైతులకు యూరియా టోకెన్లను అందజేస్తున్నారు, చిన్న శంకరంపేట జంగారాయి ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు మహిళలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి బారులు తీరారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి యూరియా కోసం వచ్చి పడిగాపులు కాస్తున్నామని ఇంటి వద్ద పనులను వదులుకొని యూరియా కోసం వర్షంలో నిలబడడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు కోరుతున్నారు, ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి ఇస్తే మాకు సరిపోదని రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు.

## నంగునూరి సత్యనారాయణ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న రఘునందన్ రావు



**గజ్వేల్ సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి**

నంగునూరి సత్యనారాయణ సేవలు అభినందనీయమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరు సత్యనారాయణ ఇంట్లో తేనీటి విందులో పాల్గొన్న ఎంపీ రఘు నందన్ రావు, ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐ కేర్ వారి సౌజన్యంతో ఇటీవల అవార్డు వచ్చిన సందర్భంగా అలాగే, ప్రజాబంధు అవార్డు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని నన్ను అభినందించడానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుకు బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, ఎంపీ రఘునందన్ రావు నంగునూరి సత్యనారాయణ ఇంటికి వస్తారని సమాచారం తెలుసుకున్న పలువురు ఆర్యవైశ్య నాయకులు రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వెంకట రమణ, నందన్ గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, అశోక్ గౌడ్, మనోహర్ యాదవ్, బిజెపి నేతలు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత



**-సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేస్తున్న అనిల్ రెడ్డి...**

**గజ్వేల్ సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి** వర్గల్ మండల్ సీతారాంపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా ధనరాజ్ కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందాడు..స్థానిక సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి సలహాతో సీఎంఆర్ఎఫ్ పథకం కింద దరఖాస్తు చేసుకోగా శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 38,500 చెక్కును సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి అందచేశారు..ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్,నరేందర్,భాస్కర్,నితిన్ రెడ్డి తదితరులున్నారు

## మచ్చ బొల్లారంలో వీధి దీపాల సమస్య ,ప్రమాదకర వృక్షం తొలగింపు






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 12 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గం లోని అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం రుక్మిణి ఎంక్లేవ్‌లో వీధి దీపాలు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళ చీకట్లో ప్రయాణం ప్రమాదకరంగా మారడంతో,బిఆర్ఎస్ నేత మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు.అదే విధంగా, మచ్చబొల్లారం సత్యం ఎంక్లేవ్‌లో రోడ్డుపై ప్రమాదకరంగా ఒరిగిపోయిన వృక్షాన్ని స్థానిక నాయకుడు మహేష్ చలిమెల ఆధ్వర్యంలో హైడ్రా సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ చర్యతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.స్థానికులు మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ నేత మహేష్ చెలిమెల సమాచారం ఇవ్వడంతో ఒకవైపు వీధి దీపాల సమస్య పరిష్కరించడం, మరోవైపు ప్రమాదకర వృక్షాన్ని తొలగించడం సమయానుకూలంగా స్పందించినందుకు నేతలు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

## కొత్తకొండ సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**హసన్ పర్తి సెప్టెంబర్ 12(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామం లో హసన్ పర్తి మాజీ జడ్పీటీసీ,గౌడ సంఘం నాయకులు కొత్తకొండ సుభాష్ గౌడ్ మాతృమూర్తి కీ.శే. ఉపేంద్ర ఇటీవల మృతిచెందగా గౌడ సంఘం నాయకులు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,గౌడ సంఘం నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్,శ్రీపతి గోపి గౌడ్,పులి మోహన్ గౌడ్,కోలా ప్రతాప్ గౌడ్, సమ్మయ్య,సుమన్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకరి ప్రభాకర్ రెడ్డి




**కల్వకుర్తి. సెప్టెంబర్ 12 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం సర్దార్ పాషా కొడుకు జమీల్ పాషా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అట్టి కుటుంబానికి 6000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు అందించారు. మృతిని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి. కరుణాకర్ రెడ్డి. వెంకట్ రెడ్డి. శ్రీనివాస్. రమేష్. శివాజీ. శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

## రైలు బడి ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డికి ఘన సన్మానం..



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న కందికట్కూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ రైలు బడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో తల్లిదండ్రులు,కాలనీవాసులు కలిసి నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితో పాటు పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో రవీందర్ రెడ్డి వారి కృషి విశేషం అని అభినందించారు.జిల్లా స్థాయి పురస్కారం అందుకోవడం పాఠశాలకే గౌరవమని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, అశోక్,విజయ్,మల్లేష్,స్వామి,చంద్రశేఖర్,పరుశరాములు,శంకర్,తిరుపతి,గంగారామ్,హరిత,లాస్య,అర్చన,అంగన్వాడి టీచర్ లక్ష్మీ,ఉపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్..



**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**

ఆకుల రాజయ్య పటేల్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్ ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం సంఘ ప్రతిష్ట కోసం కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం ఆర్థికంగా, రాజకీయంగా బలపడతామని పుట్టం పురుషోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొనగంటి రవి (పిజెఆర్) పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరిన ఆదిత్య సాయి



**హనుమకొండ సెప్టెంబర్ 12(మనవార్త ప్రతినిధి):**జాతీయ భావన,దేశభక్తితో భారతీయ జనతా పార్టీ వరిపాలనలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం, పాలనకు ఆకర్షితుడనై,భారతీయ జనతా పార్టీ యొుక్క మూలసిద్ధాంతం అంత్యోదయ చిట్టచివరి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా పనిచేయాలనే సంకల్పంతో,శుక్రవారం ఉదయం భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, కొలను సంతోష్ రెడ్డి,మరియు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ఆదిత్య సాయి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కొల్లూరి ఆదిత్య సాయి,ఎల్ఎల్బీ గ్రాడ్యుయేట్,సామాజిక కార్యకర్తగా,సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం బజరంగ్ దళ్‌లో వరంగల్ మహానగర్ సురక్ష ప్రముఖ్,వరంగల్ మహానగర్ సంయోజక్ వంటి వివిధ బాధ్యతలను యాక్టివ్ గా నిర్వహించాను.శుక్రవారం భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో చేరడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ఇకపై వరంగల్ మహానగరంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయడమే నా ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తానని నాకు సహకరించిన నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు 31వ. డివిజన్ అధ్యక్షులు కడవేరు శ్రీనివాస్,జిల్లా నాయకులు నర్మెట్ట శ్రీనివాస్,సంద్ర మధు,సంపత్ రెడ్డి,కూతురు రాజు,అరణ్య రెడ్డి,రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్..



**జమ్మికుంట/ హుజూరాబాద్, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజూరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వరద చుట్టుముట్టిందని,దానికి తగ్గట్టుగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని,త్వరలోనే హుజూరాబాద్ నాలాలపై బ్లూ ప్రింట్ తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం ఉదయం నుండే గాంధీనగర్,బుడగ జంగాల కాలనీ,మామిండ్ల వాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు.ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని,వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడామని అన్నారు.గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని,ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిషనర్ సమ్మయ్య,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలి ఫోటోగ్రాఫర్లకు పిలుపు...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):** ఈ నెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్ నర్సింగ్‌లోని ఓ.యం కన్వెన్షన్ హాల్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను ప్రతి ఫోటో గ్రాఫర్ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గూడ బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ట్రేడ్ ఎక్స్‌పో వాల్ పోస్టర్లను మండల ఫోటో గ్రాఫర్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ ఎక్స్‌పోలో మార్కెట్‌లోకి వచ్చిన తాజా అప్‌డేట్స్,ఎడిటింగ్ పద్ధతులు,నూతన సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలను ఫోటోగ్రాఫర్లు వీక్షించి తమ ప్రొఫెషనల్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మఠం తిరుపతి,రేగుల కృష్ణ,మామిడి కమలాకర్,పారునంది శ్రీనివాస్,ఎంద్ర రాజు,రాజేష్ కన్నా,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి..



**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలో మహిళలు మీరు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. మహిళ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. మహిళలు మీరు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు రూ 20.00 లక్షలు, ఆది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ ఫ్ ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 130 మంది మందు బాబులకు జరిమానా



**–వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్...**

**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 130 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 130 మందిలో 70 మంది ద్విచక వాహనదారులకు ఒక్కొక్కరికి 2000/- రూపాయలు,30 మంది ద్విచక్ర వాహనదారులకు 5000/- ,30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులకు 10,000/- రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సద్దుల బతుకమ్మ,దసరా పండగలు ఘనంగా నిర్వహించాలి...



**–హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**జమ్మికుంట/ హుజూరాబాద్, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజూరాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులకు పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి పండుగ ఘనంగా జరిగేలా చూడాలని అన్నారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనీ విని ఎరుగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. అలాగే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా కేటాయింపులు జరగాలని అన్నారు. హుజూరాబాద్ లో విపరీతంగా కోతుల బెడద ఉందని, గతంలో కోతుల వల్ల చాలామంది ఇబ్బందులకు గురైన సంఘటనలతో పాటు ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కోతుల బెడదను నివారించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు.మళ్ళీ వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేలా కార్యాచరణ రూపొందించాలని , లోతట్టు ప్రాంతాలలో అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# సురవరం జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శం....

**–నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య కుంభం అనిల్ కూనమనేని సాంబశివ మందుల సామ్యేల్....**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే



కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం రోజు సిపిఐ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఎంపి , ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ , సిపిఎం , సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ , బహుజన సమాజ్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనమనేని మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ , కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాలకు ఎరుపంటే భయం పట్టుకుందని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయడానికి కగార్ పేరిట మావోయిస్టులను హత మారుస్తున్నారని మండిపడ్డారు. మార్చి 26 నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని మోడీ , అమిత్ షాలకు శబదం పన్ని సైన్యాన్ని ఉపయోగించి మావోయిస్టులను ఎన్కౌంటర్ చేస్తున్నారని మండి పడ్డారు. న్యాయం , ధర్మం గెలుస్తుందా..? మోడీ అరాచకం గెలుస్తుందో చూద్దామని సవాల్ చేశారు. ఎర్ర జెండాను కాపాడు కుంటే ఆ ఎర్ర జెండా నే మనల్ని కాపాడుతుందని అదే మానవాళిని ముందుకు నడిపిస్తుందన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా లేని దేశం లేదని మానవాళి ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు. పేదవాడికి సహాయం చేయడానికి హక్కులు సాధించి పెట్టడానికి పేదలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవడమే మనం సురవరం సుధాకర్ రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్దన్ , బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య , సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి , సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు తదితరులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ , చేడే చంద్రయ్య , ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ , కళ్లెం కృష్ణ గౌడ్ , బండి జంగమ్మ , బచ్చనగొని గాలయ్య , బోడ సుదర్శన్ , ఉప్పల ముత్యాలు , కుసుమని హరిచంద్ర , ఏశాల అశోక్ , పల్లె శేఖర్ రెడ్డి , చిగుర్ల లింగం , పెరబోయిన మహేందర్ , సిపిఐ సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మి నర్సయ్య , రేగు సిద్దయ్య , కట్కూరి రాంగోపాల్ రెడ్డి , పుట్ట రమేష్ , దాసరి లక్ష్మయ్య , గనబోయిన వెంకటేష్ , చింతల మల్లేష్ , బద్ద వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్ సౌకర్యం కావాలంటూ ధర్నాకు దిగిన మహిళలు



**కమలాపూర్ సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని మాదన్నపేట గ్రామ మహిళలు మా ఊరికి బస్సు సౌకర్యం కావాలని గ్రామ శివాలయ చౌరస్తాలో రోడ్డుపైన బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీనితో అంబాల పరకాల హనుమకొండ రూపంలో వెళ్లే బస్సులు కంటాత్మకూరు వాగు వస్తున్నందున వయా మాదన్నపేట మీదుగా నడుస్తుండడంతో వాటిని అడ్డుకొని మాకు ఒక్కటైనా పూర్తిస్థాయిలో బస్ సర్వీస్ నడపాలని పట్టు పట్టి భీష్మించుకొని రోడ్డు పైన కూర్చోవడంతో బస్సు ఆటో ద్విచక్ర వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడడం జరిగింది కమలాపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని వారంలోగా మీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని మహిళలకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల పద్మ ,వివోఏలు, పల్లె రమాదేవి, డి .రజిత, మండల బీసీ సంఘం అధ్యక్షులు కత్తి రమేష్, రాజమహమ్మద్, మహిళా సంఘాల సభ్యులు ,రాధ, సుగుణ, స్వప్న, రాజమ్మ, మాలతి, ప్రజలు, తదితరులుహాపాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి కలెక్టర్ సందీప్ కుమార్



**-తంగళ్ళపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ...**

**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ - 12 (మన వార్త ప్రతినిధి)** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేయాలి...



**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేది వరకు జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు.శుక్రవారం రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశం లో డాక్టర్స్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి , జిల్లా పంచాయతీ , విద్యా , శిశు , సంక్షేమ , మున్సిపాలిటీ, సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 9 నుండి అక్టోబర్ 2 వరకు అన్నిఆరోగ్య కేంద్రాలలో మహిళల కొరకు మెడికల్ క్యాంప్ లో స్పెషలిస్ట్ డాక్టర్స్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని మహిళా ఆరోగ్యం పట్ల పక్షం రోజులు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు అన్ని చోట్ల ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని వారికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలను ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులచేత నిర్వహించాలని మాత శిశు రోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రాథమిక దశలో క్యాన్సర్ సంబంధిత వ్యాధులను పరీక్షచాలని , స్కూల్ , హాస్టల్ పిల్లలకు వ్యక్తిగత ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ పై స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించాలని రక్త నిధుల కేంద్రాల్లో అన్ని గ్రూపుల రక్తం నిలువలు ఉండాలని ప్రత్యేకంగా సికిల్ సెల్ అనే మీనియా పై గర్భిణీ స్త్రీలకు 12వ వారంలో పరీక్ష నిర్వహించాలని ఆంటినేటల్ కేర్ ఇమ్యూనైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ కనబడుచాలని ఆడపిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అనీమియా మీనిస్ట్రుల్ సైకిల్ పై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ అడిషనల్ డైరెక్టర్ కళ్యాణి , జెడ్పి సీఈవో శోభారాణి , డిఆర్డిఓ నాగిరెడ్డి , డిప్యూటీ డి ఎం ఎల్ హెచ్ యశోద , డిఈఓ సత్య నారాయణ , శిశు సంక్షేమ అధికారి నరసింహారావు , మున్సిపల్ కమిషనర్ డిసిహెచ్ఎస్ చిన్న నాయక్ , జిల్లా ప్రోగ్రామ్ అధికారులు , పిహెచ్సి వైద్యా అధికారులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించిన వైద్యులు...



**రామాయంపేట సెప్టెంబర్ 12( మన వార్తా ప్రతినిధి)** రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి మందులను అందజేశారు, ఈ ఆరోగ్య శిబిరంలో బిపి, షుగర్ వంటి రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు అందజేశారు,ఝాన్సీ లింగాపూర్, ఝాన్సీ లింగాపూర్ తాండా ప్రజలు వైద్య శిభిరం లో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్యులు అందజేసిన మందులను తీసుకున్నారు, గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేయాలి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంటలో కోర్టును నెలకొల్పాలని జమ్మికుంటకు చెందిన న్యాయవాదులు జడ్జికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు సహా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అనుమతి కొరకు మరియు హుజురాబాద్ లో ఉన్న సెకండ్ అడిషనల్ కోర్టు ను జమ్మికుంటలో నెలకొల్పాలని హైకోర్టు న్యాయమూర్తి మరియు కరీంనగర్ జిల్లా పోర్టు పోలియో ఇన్చార్జి జడ్జి ఎన్. తుకారం జి ని హైకోర్టు లో వారి చాంబర్లో జమ్మికుంట న్యాయవాదులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జమ్మికుంట ఇల్లంతకుంట, వీణవంక మండలలో సుమారు 5000 పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని, హుజురాబాద్ వరకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్ష, ప్రజలు మరియు రాజకీయ నాయకులు మేధావులు సామాజిక వ్యక్తులు, అందరూ జమ్మికుంటలో కోర్టు నెలకొల్పాలని ఆశిస్తున్నారని జడ్జి కి వివరించినట్లు న్యాయవాదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ,మొ లుగూరి సదయ్య, బార్ అసోసియేషన్ హుజురాబాద్ వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్, రావికంటి మధుబాబు, గుండ వరప్రసాద్, గూడెపు వంశీకృష్ణ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజేష్, బత్తుల రాజేష్, అబ్బరవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయవాదులు కట్టంగూరి బుచ్చిబాబు, పొన్నం అశోక్ గౌడ్, దయానందరావు, పండుల సహకారంతో హైకోర్టు న్యాయమూర్తి ని కలసిన్నట్లు పేర్కొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 12( మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై నారాయణగౌడ్ తెలిపారు, దరిపల్లి శివారులోని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఆయన తెలిపారు, ధర్పల్లి గ్రామానికి చెందిన కొమ్మ మైసయ్య, గొల్ల రవీందర్, రమేష్, లకు చెందిన ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని: కలెక్టర్



**-కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలన...**

**కోనరావుపేట, సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు.మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ నర్సయ్యు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్రప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలలోని కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య,వట్టిమల్ల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఫ్యాక్స్ ఛైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు పోతామన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**నిజాం పేట సెప్టెంబర్ 12 ( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తుల రేణుక (44)ఆర్థిక ఇబ్బందులతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మృతురాలి కుటుంబానికి 10.వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసి చింతల స్వామి, తమన్న గారిరామచంద్ర రెడ్డి,తమ్మన గారిబిక్షపతి రెడ్డి,గోపాల్ రెడ్డి, రాజు,బొడిగెఎల్లం, నరసింహారెడ్డి,రంగస్వామి, బ్యాగరి తిరుమలయ్య, బ్యాగరి రాజేష్, బత్తుల శ్రీకాంత్,బత్తుల నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ పరిధిలోని పాన్ షాప్,కిరాణా షాప్ లలో పోలీసు నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక

**-గంజాయి,ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న,ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు...**

**-టాస్కోర్స్ ఎస్.ఐ శ్రీకాంత్...**

**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ.జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా షీ టీమ్ అవగాహన సదస్సు...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):** మహిళల రక్షణే షీ టీమ్స్ యొక్క ప్రధాన లక్ష్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం శుక్రవారం ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్,అనంతారం,వల్లంపట్లకందికట్కూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై బి.ప్రమీల,ఎస్సై ఎం.వీరయ్య,పీసీలు శ్రీనివాస్,శ్రీలత,ప్రియాంక పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వల్ల గాని లేదా వేధింపుల వల్ల గాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు ఎటువంటి భయాందోళన లేకుండా షీ టీమ్స్‌ను సంప్రదించవచ్చు అన్నారు.విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్‌కు గురైనా,ఉద్యోగ స్థలాల్లో మహిళలు వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులు చేసినా వెంటనే ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే మహిళలు సోషల్ మీడియా (ఫేస్‌బుక్,వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్) వాడకంలో జాగ్రత్తలు పాటించాలని,ఫోటోలు,వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.తక్షణ అవసరం వచ్చినప్పుడు 8712656425 నంబరుకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించవచ్చని,ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నాం



**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని...**

**హనుమకొండ సెప్టెంబర్ 12(మనవార్త ప్రతినిధి):**అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున నియోజకవర్గ పరిధిలోని 4 వ డివిజన్ జ్యోతి బసు నగర్ మరియు 53 వ డివిజన్ సరస్వతి నగర్ లో రూ.92.50 లక్షలతో అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.స్థానిక నాయకులు,ప్రజలతో కలసిన కాలనీల పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతు నాడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 80 శాతం పనులను పూర్తి చేశామని తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు పూర్తి అయ్యేలా చేస్తున్నామని అన్నారు.గతంలో వర్షాకాలం వస్తే వరదలో హనుమకొండ అనే శీర్షికలు ఉండేవి అని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకటి రెండు మినహా వరద ప్రభావిత ప్రాంతాలు లేకుండా చేసుకున్నామని చెప్పారు.రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజల సహకారం ఉండాలని వెల్లడించారు.ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,జిల్లా ఆర్టిఏ మెంబర్ పల్లకొండ సతీష్,మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,ఎర్రం మహేందర్ ఆయా డివిజన్ ల అధ్యక్షులు శ్రీధర్ యాదవ్,బాబాయ్ మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు,అధికారులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు క్రీడ దుస్తులు పంపిణీ చేసిన కుమారుడు



**-ముఖ్య అతిథిగా మొయినాబాద్ విద్యాధికారి మల్లయ్య...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 12:మన వార్త ప్రతినిధి**

మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ నివాసులు కీ.శే. వి. గోపాల్ నాయక్ జ్ఞాపకార్థం వారి కుమారుడు, సోదరులు భగీరథ, ప్రకాష్ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్,కొండకల ప్రేమలత,మాల శ్రీనివాస్, బంది అనిల్ ముదిరాజ్,సి ఆర్ పి అన్నపూర్ణ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు ప్రధమిక పాఠశాల హెడ్మాస్టర్ రజిత, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,భగీరథ శివయ్య,ప్రకాష్,అనూష మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## డీలర్ల సెంట్రల్ కమిషన్ ఇప్పించండి...



**గజ్వేల్ సెప్టెంబర్ 12 మన వార్త ప్రతినిధి** గత ఐదు నెలలుగా రేషన్ డీలర్ల కేంద్ర ప్రభుత్వ కమిషన్ పెండింగ్ లో ఉందని వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ను సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం గజ్వేల్ లో ఆయనను కలిసి కమిషన్ విడుదల కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ తో రేషన్ డీలర్లు మాట్లాడుతూ రేషన్ డీలర్ల పై ప్రభుత్వాలు మొండి వైఖరి చూపిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర వాటా, కేంద్రం వాటా, అంటూ రేషన్ డీలర్ల బ్రతుకులతో చెలగాటమాడుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే పది రోజుల్లో బతుకమ్మ, దసరా, దీపావళి, పెద్ద పండుగలు రాబోతున్నాయని గుర్తుకు చేశారు. రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేస్తే పండగలు జరుపుకునే పరిస్థితి ఉంటుందని, లేకుంటే పస్తువులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ విడుదల చేసిన, రూమ్ రెంట్, హమాలీ డబ్బులు, గుమస్తాకిచ్చే స్తోమత లేక షాపులు నడిపే పరిస్థితి లేకుండా పోయిందని వివరించారు. పిల్లలు ఉన్నత స్థాయిలో చదువుకునేందుకు ఫీజులు కట్టే పరిస్థితి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రేషన్ డీలర్ సమస్యలు విన్న ఎంపీ మాధవనేని రఘునందన్ రావు డీలర్ల సమక్షంలో సివిల్ సప్లై కమిషనర్ కుహూహా ఫోన్ చేసి వెంటనే కమిషన్ విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీకి రేషన్ డీలర్ల జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంగరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి అజీజ్, కోశాధికారి జూలూరు నాగభూషణం,బొజ్జ నరేందర్, లక్ష్మారెడ్డి,కాటుకం మొనయ్య,నర్సింహారావు, జిల్లా, నియోజకవర్గం రేషన్ డీలర్ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జ్ఞానాన్ని,సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా సృజనాత్మక ఆలోచనలతో ఉండాలి




**-ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు...**

**హసన్ పర్తి సెప్టెంబర్ 12(మనవార్త ప్రతినిధి):** విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా సృజనాత్మక ఆలోచన ఉపాధ్యాయులు విద్యార్థుల్లో రావడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజ్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ హసన్ పర్తి పాఠశాలలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో నిర్మించిన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్,అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియంలను శుక్రవారంఅనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ,ఎస్ పి సిహెచ్.రూపేష్ లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ దాతలను ,కలెక్టర్ స్నేహ శబరీష్, ఐపీఎస్ రూపేష్, ఎమ్మెల్యే నాగరాజులను శాలువాతో సత్కరించి షీల్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఈ సదుపాయాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు.విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతలు ముందుకొచ్చి సహకరించడం శుభపరిమానమని అభినందించారు.విద్యార్థులు ఈ కొత్త సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,ప్రతిభను వెలికి తీసుకోవాలని ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో కూడిన ల్యాబ్ లు,లైబ్రరీలు ఆడిటోరియం అంటివి ఉండటం వలన గ్రామీణ,పట్టణ విద్యార్థులకు కూడా ప్రైవేట్ కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.దాతల సహకారంతో నిర్మించిన ఈ సదుపాయాలు సమాజంవిద్యపై చూపుతున్న ఆసక్తికి నిదర్శనం పేర్కొన్నారు.విద్యార్థులుకృషి చేసి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు గ్రామానికి జిల్లాకు గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. దాతల సహకారం ప్రజా ప్రభుత్వ భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంత విద్యారంగం అభివృద్ధి చెందుతుందని వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల ప్రతి కాలేజీకి అవసరమైన మౌలికసదుపాయాలను కల్పించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎస్పీ రూపేష్ ఐపీఎస్ చిన్నతనం నుంచేపేదరికం జయించి కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నారు. అటువంటి గొప్ప పదవిలో ఉన్నప్పటికీ తనుచదివిన పాఠశాలకు తిరిగి వచ్చి సేవ చేయాలని అనుకోవడం ఆయనలోని గొప్పగుణంఈ లక్షణాన్ని విద్యార్థులందరూ అలవర్చుకోవాలని పెద్దవారైన తర్వాత సమాజానికి తిరిగి సేవ చేయాలనే సంకల్పం కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా దాతలు కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకుమొదటి బహుమతి 25 వేల రూపాయలు ,ద్వితీయ బహుమతి 10వేయిలరూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,కళాశాల ప్రిన్సిపాల్ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 327 యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక..




**జమ్మికుంట/హుజూరాబాద్, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ డివిజన్లో 327 యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు . హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా విజ్జిగిరి.అంజయ్య,డివిజన్ కార్యదర్శిగా శ్రీపతి .సుధాకర్ ,సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వట్టిమల్ల .నవీన్, ట్రెజరర్ గా మచ్చగిరి .సుదర్శన్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పంజాల .శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గా కాట్ పెల్లి .విజయ, స్వరూప లను కంపెనీ సెక్రటరీ కొండూరు .శ్రీనివాస్ ఉమ్మడి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు తులసి ,సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులు పిట్టల యుగేందర్ ,కనుకుంట్ల .శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి.

## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం..



**జమ్మికుంట/హుజురాబాద్, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి ,వెంకట్రావుపల్లి గ్రామాల్లో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 600 పైగా కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 150 మంది కంటి చికిత్స అవసరం నేపథ్యంలో వీరందర్నీ శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి నేతృత్వంలో జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి శుక్రాలు కలిగి ఉండి చిన్నచిన్న కురుపు లు గడ్డలు కలిగి ఉన్న వారిని చికిత్స అవసరమైన వారిని 150 మంది ఎంపిక చేసి వారందరినీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాద్ కంటి ఆసుపత్రికి పంపిస్తామని తెలియజేశారు. వీరందరికి జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి అంతేకాకుండా వారికి భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని జయన్న వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి తెలియజేశారు. త్వరలో హుజూరాబాద్ నియోజకవర్గం లో గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరం నిర్వహించి ప్రజలకు కంటి చూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతానని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియం చేసుకొని చీకటి బతుకులోని వెలుగు నింపుకోవాలని జైపాల్ రెడ్డి తెలియజేశారు.. మొదటి వైద్య శిబిరంలో భాగంగా 4000 మందికి పరీక్షలు నిర్వహించి 700 మందికిపైగా ఆపరేషన్ నిర్వహించి మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేయడం జరిగిందని జయపాల్ రెడ్డి తెలియజేశారు.. గ్రామానికి చెందిన కంటి పరీక్ష చేయించుకున్న గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు..

## చెరువులు నాలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు ఆర్డీవో చంద్రకళ



**-తహసీల్దార్ గౌతమ్ కుమార్ తో కలిసి ఎన్కేపల్లి మాలకుంట చెరువును సందర్శించిన ఆర్డిఓ చంద్రకళ...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 12:మన వార్త ప్రతినిధి** చెరువులను కుంటలను నాళాలను కబ్జా చేస్తున్న అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు.ఇటీవల ఎన్కేపల్లి గ్రామ శివారులోని మాలకుంట చెరువు శిఖం భూమిలో అక్రమ ఫెన్సింగ్ ను స్థానిక రెవెన్యూ అధికారులు తొలగించిన స్థలాన్ని పరిశీలించిన అనంతరం చెరువు శిఖంభూమి ఎఫ్ టీ ఎల్ / బఫర్ జోన్ మొత్తాన్ని ఇరిగేషన్ అధికారులతో కలిసి సర్వే నిర్వహించి చెరువు భూమిని రక్షించాలని రెవెన్యూ అధికారులను ఆర్డిఓ చంద్రకళ ఆదేశించారు. మండలంలోని సురంగల్, చిల్కూర్,తోల్కట్ట, కేతిరెడ్డిపల్లి,అప్ప రెడ్డి గూడ తదితర గ్రామాల్లో ఉన్న నాలాలు చెరువులు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తున్నామని చెరువుల రక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు నాళాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని స్థానిక తహసీల్దార్ గౌతమ్ కుమార్ ఆర్డీవోకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధవర్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దు...




**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిణామాల గురించి సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు.పట్టణం సీఐ రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్సై తో బీసీ వసతి గృహంలోని విద్యార్థులకు మాదకద్రవ్యాలపై, సైబర్ నేరాలు, డ్రగ్స్ గురించి శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్, క్రైమ్ గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశలో డ్రగ్స్ అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడంతో పాటు అనేక నేరాలకు దగ్గరవుతున్నారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్ నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలని అన్నారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వంటి వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా మీ తల్లిదండ్రులకు వివరించాలని చెప్పారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు.తమలాగా తమ పిల్లలు కష్టపడకూడదు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదిగి సమాజంలో గౌరవంగా బ్రతకాలని మీ తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని చదివిస్తున్నారని చెప్పారు..శ్రద్ధగా చదువుకుని తల్లి దండ్రుల కళలను నెరవేర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి,వాటిని ఎలా నిరోధించాలో విపులంగా వివరించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే డాగ్ లను తీసుకొచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది,హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘కాంత’ సినిమా విడుదల వాయిదా..




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, భాగ్య శ్రీ బోర్సే కాంబోలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ ‘కాంత’. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1950 మద్రాస్ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోంది. దీనిని స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా, మూవీ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ట్విట్టర్ ద్వారా ఓ కీలక నోట్ రిలీజ్ చేశారు. “మా ప్రియమైన ప్రేక్షకులందరికీ నమస్కారం. కాంత టీజర్ విడుదలైన రోజు నుంచి మీరు చూపించిన ప్రేమ, ఆప్యాయం, మద్దతు మమ్మల్ని ఎంతో హత్తుకుంది. అది మాకు చాలా విలువైనది. మా చిత్రానికి సంబంధించి మీకు మరింత మెరుగైన అనుభూతి ఇవ్వాలనుకుంటున్నాం. ‘కొత్త లోక’ ఘన విజయంతో, చంద్ర బాక్సాఫీసులో దూసుకెళ్తూ కొనసాగాలని మేము కోరుకుంటున్నాం. అదే ఉత్సాహంతో, మిమ్మల్ని మరో అద్భుతమైన సినీ ప్రయాణంలోకి తీసుకెళ్లే ప్రత్యేక అనుభూతిని మేము సిద్ధం చేస్తున్నాం. ఆ దృష్ట్యా మా చిత్రం ‘కాంత’ విడుదల వాయిదా పడిందని మీకు తెలియజేస్తున్నాం. కొత్త రిలీజ్ తేదీని త్వరలోనే ప్రకటిస్తాము. అంతవరకు మాకు ఇలానే అండగా నిలుస్తారని ఆశిస్తున్నాము. త్వరలోనే మీ అందరినీ థియేటర్లలో కలవాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాము” అని రాసుకొచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న దుల్కర్ అభిమానులు, సినీ ప్రియులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

# జాతకం మార్చేసిన 200 కోట్ల సినిమా



ఇండస్ట్రీలో అంతే. ఒకే ఒక్క సినిమా రాత్రికి రాత్రి జాతకాలను మార్చేస్తుంది. చిరంజీవికి ఖైదీ, నాగార్జునకు శివ అలా నిలిచిపోయినవే. కాకపోతే హీరోయిన్లకు ఇలాంటి బ్రేక్స్ దొరకడం కష్టం. విజయశాంతికి కర్తవ్యం లాగా ప్రతి ఒక్కరికి అవి సాధ్యం కావు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ సుడి బాగుంది. ఇటీవలే విడుదలైన కొత్త లోక చాప్టర్ 1తో ఏకంగా 200 కోట్ల క్లబ్బులో అడుగు పెట్టడంతో తన స్టార్ డమ్ అమాంతం పెరిగిపోయింది. లోకకు సంబంధించి లీడ్ రోల్ తనదే కావడంతో హీరో నస్లీన్ ఎక్కువసేపు కనిపించినా కూడా ఆమె స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేకపోయాడు. అలా కళ్యాణికి దశ తిరుగుతోందన్న మాట. తొమ్మిది సంవత్సరాల క్రితం వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ సరైన బ్రేక్ కోసం చాలానే ఎదురు చూసింది. తెలుగులో డెబ్యూ చేసిన హలో పోయినా చిత్రలహరి మంచి హిట్ గానే నిలిచింది. కానీ రణరంగం డిజాస్టర్ కావడంతో మళ్ళీ ఈ వైపుకు రాలేదు. మలయాళం, తమిళం మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఇప్పటిదాకా ఈ అమ్మాయికి పెర్ఫార్మన్స్ పరంగా గొప్ప మార్కులు పడేవి కాదు. హృదయం, తాలుమాల నుంచి తనలో నటిని బయటికి తీసుకురావడం మొదలుపెట్టింది. లోకలోనూ కథ డిమాండ్ మేరకు సీరియస్ ఎక్స్ ప్రెషన్లు ఎక్కువ పెట్టింది కానీ యాక్టింగ్ పరంగా మెరుగయ్యిందనేది వాస్తవం. కూతురు సక్సెస్ పట్ల తండ్రి ప్రియదర్శన్ చాలా సంతోషంగా ఉన్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడిగా ఒకప్పుడు ఎన్నో సూపర్ హిట్స్ ఇచ్చిన ఈయన ఇప్పుడు కూడా డైరెక్షన్ చేస్తూనే ఉన్నారు. 90 దశకంలో నాగార్జున నిర్ణయం, బాలకృష్ణ గాండీవం తీశారు కానీ ఆ రెండూ ఆశించిన అంచనాలు అందుకోలేకపోయాయి. తర్వాత మళ్ళీ ఇటువైపు రాలేదు.

# ఆయనతో నా ప్రయాణం



**–అందంగా ఉంటుంది..**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ది రాజా సాబ్’. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. షూటింగ్ కంప్లీట్ కాకపోవడం వల్ల విడుదల వాయిదా పడింది. దీంతో ఈ సినిమా డిసెంబర్ 5న రాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ మూవీకి సంబంధించిన అప్డేట్స్ కోసం డార్లింగ్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా వెయిట్ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక మోహన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. “ప్రభాస్ చాలా అద్భుతమైన వ్యక్తి. ఆయన వయసులో నాకంటే పెద్దవాడు. కానీ ప్రభాస్‌ను చూసినప్పుడు అలా అనిపించదు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మధురంగా అనిపించింది. ‘ది రాజాసాబ్’లో మా ప్రయాణం చాలా అందంగా ఉంటుంది. నిజానికి మేము సినిమాను పూర్తి చేశాము. ప్రస్తుతం కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉంది. మీ అందరినీ అలరించేందుకు మా సినిమా సిద్ధంగా ఉంది” అని చెప్పుకొచ్చింది.

# బీసీసీఐ అధ్యక్ష ఎన్నికల్లో సచిన్



భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. సెప్టెంబర్ 28న జరగబోయే ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం ఎంపిక కానుంది. అధికారిక షెడ్యూల్ త్వరలో విడుదల కాబోతోంది. ఈసారి ఎవరు అధ్యక్ష పదవి దక్కించుకుంటారనే ఆసక్తి అభిమానులు, క్రికెట్ వర్గాల్లో పెరుగుతోంది. ఈ ఎన్నికల సందర్భంలో మాజీ క్రికెటర్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ‘మాస్టర్ బ్లాస్టర్’ సచిన్ టెండూల్కర్ పోటీ చేయనున్నాడనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మీడియా రిపోర్టులు ఈ వార్తను మరింత బలపరిచాయి. అయితే, ఈ వార్తలపై సచిన్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. సచిన్ మేనేజ్‌మెంట్ టీమ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ‘బీసీసీఐ అధ్యక్ష ఎన్నికల్లో సచిన్ టెండూల్కర్ పోటీ చేస్తున్నాడని వచ్చిన వార్తలు పూర్తిగా వదంతులు. ప్రస్తుతం ఆయన అలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాబోయే ఎన్నికల్లో ఆయన పోటీ చేయడం లేదు’ అని స్పష్టం చేసింది. దీంతో సచిన్ రాజకీయ జోక్యం లేదా క్రికెట్ పరిపాలనలో ప్రవేశం లేవన్నది స్పష్టమైంది. ఇక ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ వయోపరిమితి కారణంగా పదవి నుంచి తప్పుకున్నారు. దీంతో తాత్కాలిక అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా బాధ్యతలు చేపట్టారు. కొత్త ఎన్నికలతో మరోసారి క్రికెట్ రాజకీయాలు రసవత్తరంగా మారబోతున్నాయి. సచిన్ కెరీర్ మొత్తం వివాదాలకు దూరంగానే సాగింది. కేవలం 16 ఏళ్ల వయసులో టీమిండియాలో అరంగేట్రం చేసిన సచిన్, 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన ఆటతీరుతో కోట్లాది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించాడు. రిటైర్మెంట్ తర్వాత కూడా సచిన్ క్రికెట్‌తోనే అనుబంధమై ఉన్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కి మెంటర్‌గా కీలక పాత్ర పోషించాడు. అలాగే ఆయనను రాజ్యసభ ఎంపీగా కూడా నామినేట్ చేశారు. అయినప్పటికీ, బీసీసీఐ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలన్న ఉద్దేశ్యం ఆయనకు లేనట్టే కనిపిస్తోంది.

# భారత హాకీజట్టుకు నిరాశ



ఆసియాకప్ మహిళల హాకీలో భారతజట్టుకు సూపర్–4 రెండో లీగ్ మ్యాచ్‌లో నిరాశ తప్పలేదు. ఆతిథ్య చైనాతో గురువారం జరిగిన సూపర్–4లో భారతజట్టు 1–4గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. తొలి మ్యాచ్‌లో కొరియాపై గెలిచిన భారతజట్టు శనివారం జరిగే చివరి సూపర్–4 మ్యాచ్‌లో జపాన్‌పై గెలిస్తే ఫైనల్‌బెర్త్ దక్కనుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో భాగంగా మ్యాచ్ ప్రారంభమైన 4వ ని.లోనే చైనా తరఫున జో మిరాంగ్ గోల్ కొట్టి చైనాను 1–0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత రెండో క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్ చేయకున్నా.. మూడో క్వార్టర్ ప్రారంభంలో 31వ ని.లో చెన్ యంగ్ గోల్ చేయడంలో చైనా 2–0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో భారత్ తరఫున ముంతాజ్ ఖాన్(38వ ని.లో)లో గోల్ చేయడంతో చైనా ఆధిక్యత 1–2కు తగ్గింది. నాల్గో క్వార్టర్‌లో భారత క్రీడాకారిణులు పోరాడినా.. ప్రయోజనం లేకపోయింది. ఆ దశలో జూ(56వ ని.లో) మరో గోల్ చేయడం, జిన్హ్వ(47వ ని.లో) గోల్ చేయడంతో చైనా 1–4గోల్స్‌తో విజయఢంకా మోగించింది. కొరియా–జపాన్ జట్ల మధ్య జరిగిన మరో సూపర్–4 మ్యాచ్ 2–2గోల్స్‌తో డ్రా అయ్యింది. దీంతో శనివారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు జపాన్‌తో, చైనా జట్టు కొరియాతో తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో కొరియా జట్టు చైనాను ఓడిస్తేనే సమీకరణలు మారనున్నాయి. భారతజట్టు జపాన్‌ను ఓడిస్తే ఫైనల్ బెర్త్ ఖాయం.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com